

ఇల్లంతకుంట : మండలంలోని వెంకట్రావు పల్లిలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేములవాడ రూరల్ : శాత్రాజ్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేములవాడ పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# పూల జాతర

## వేములవాడలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

వేములవాడ పట్టణంతోపాటు మండలాల్లో శుక్రవారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఉదయం వేళల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం ముఖ్య కూడళ్లలో ఆడబిడ్డలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ బతుమ్మ ఆడారు.



ఇల్లంతకుంట : వెంకట్రావు పల్లిలో సద్దుల బతుకమ్మ ఎత్తుకొని వస్తున్న మాజీ సర్పంచ్ అనగోని మమత



వేములవాడలో బతుకమ్మతో యువతి

వేములవాడ రూరల్, అక్టోబర్ 20 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలోని అనుపురంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో జడ్పీటీసీ మ్యాకల రవి, తిప్పాపూర్ ఎంపీపీ బూర వజ్రమ్మ పాల్గొన్నారు. అలాగే శాత్రాజుపల్లిలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. వట్టెంల, ఫాజుల్‌నగర్, కొడుముంజ, శాభాష్‌పల్లి, కోనాయపల్లి, జయవరం గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు జరిగాయి. మహిళలు బతుకమ్మ ఆటలు, దాండియా ఆటాడారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ఏర్పాట్లు చేశారు.



ఇల్లంతకుంట : మండలంలోని వెంకట్రావు పల్లిలో సద్దుల బతుకమ్మ సంబురాల్లో చిన్నారులతో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

### బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట : అక్టోబర్ 20 : తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండుగ ప్రధానంగా ఉండగా సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఏడు రోజుల్లో ఘనంగా జరుకున్నారు. సద్దుల బతుకమ్మ సంబురాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచ్ మంద సుశీల, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



వేములవాడ రూరల్ : వట్టెంలో బతుకమ్మ అడుతున్న మహిళలు



వేములవాడ రూరల్ : తిప్పాపూర్‌లో బతుకమ్మ పేర్చుతున్న వేములవాడ ఎంపీపీ బూర వజ్రమ్మ

# బతుకమ్మ తెప్పవద్దకు గౌరమ్మ విగ్రహం

వేములవాడ టౌన్, అక్టోబర్ 20 : సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుంచి మేళతాళాల మధ్య ఊరేగింపుగా గౌరమ్మ విగ్రహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మూలవాగు బతుకమ్మ తెప్ప వద్దకుకు చేర్చారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్లు, అధికారులు పూజలు చేసిన అనంతరం పురవీధులగుండా గౌరమ్మ విగ్రహాన్ని బతుకమ్మ తెప్పవద్దకు తీసుకువెళ్లి బతుకమ్మ తెప్పపై ఉంచారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మీనర్సింహారావు, బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, రాంచంద్రం, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, నరాల శేఖర్, కందుల క్రాంతికుమార్, కొండ కనకయ్య, నాయకులు రామతీర్థపు రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణాధ్యక్షుడు సంతోష్‌బాబు పాల్గొన్నారు.



బతుకమ్మ తెప్పపైన గౌరమ్మ విగ్రహం వద్ద నాయకులు

# వేడుకలు సంస్కృతిని ప్రతిబింబిస్తాయి

- సబ్ కోర్టు న్యాయమూర్తి రవీందర్
- కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు

వేములవాడ, అక్టోబర్ 20: వేడుకలు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని వేములవాడ సబ్ కోర్టు న్యాయమూర్తి సత్తు రవీందర్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఏడు రోజులలోనే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకునే ఆనవాయితీ ఉండగా శుక్రవారం కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు సంప్రదాయ దుస్తులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తులు ప్రవీణ్, జ్యోతిర్మయి, ఏపీపీ విక్రాంత్, సూపరింటెండెంట్లు అంజయ్య, పురుషోత్తం, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు కొడిమ్యాల పురుషోత్తం, పొత్తూరి అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, సంటి సుజీవన్, పర్లపల్లి అంజయ్య, బొడ్డు ప్రశాంత్, గంగరాజు, సంగీత, బూర సరిత, సుప్రియ రెడ్డి తదితరులు ఉన్నారు.



వేములవాడ కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో న్యాయమూర్తులు రవీందర్, జ్యోతిర్మయి, ప్రవీణ్

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ముదిరాజ్ సంఘ నేతలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 20: మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘ నేతలు కలిశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను ప్రత్యేకంగా కలిశారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి కేటీఆర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, రాష్ట్ర నేత పర్శ హన్మండ్లు, నేతలు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, అంకుసాపూర్ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య, గంగు పరశురాములు తదితరులు ఉన్నారు.



మంత్రికేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి, సన్మానిస్తున్న ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు అంతయ్య, నేతలు

## మంత్రి వేములకు పరామర్శ

రుద్రంగి, అక్టోబర్ 20: రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని రుద్రంగి మండల జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, నాయకులు తీగల వెంకటేశ్వరావు, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, దాసరి గంగారాజం, గెంటె ప్రశాంత్, కర్ణవత్తుల దేవేందర్, మారంపెల్లి రాజ్‌కుమార్, బోయిని చంద్రయ్య, పాల నర్సయ్య తదితరులు ఉన్నారు.